**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ టి. అమర్ నాథ్ గౌడ్**

**ఎఫ్.సి.ఎ. నెంబరు. 15/2006**

తేదీ: 01.04.2019

మధ్య:

ఇటికల భగీరథ రామ కృష్ణ ........ అప్పీలుదారుడు

మరియు

శ్రీమతి. చంద్రకళ ... ప్రతివాది

అప్పీలుదారు తరపు న్యాయవాది :శ్రీ జి.ధనుంజయ్

ప్రతివాది తరపు న్యాయవాది: శ్రీ. ఎస్.భూమా గౌడ్

కోర్టు ఉత్తర్వులు ఈ క్రింది విధముగా యున్నవి.

తీర్పు: (గౌరవనీయ న్యాయమూర్తి రాఘవేంద్ర సింగ్ చౌహాన్ ద్వారా)

శ్రీ.ఐ.బి. రామ కృష్ణ అప్పీలుదారుడు మరియు శ్రీమతి చంద్రకళ ప్రతివాది, ఈ కోర్టు ముందు హాజరు అయినారు.అప్పీలుదారుడు ఓటర్ ఐ.డి., కాపీని తన గుర్తింపు ధృవీకరణ కొరకు సమర్పించినారు.అటులనే, ప్రతివాది ఆధార్ కార్డు కాపీని తన గుర్తింపు కొరకు సమర్పించినారు.ఓటర్ ఐ.డి. ఫోటో కాపీని, మరియు ఆధార్ కార్డు కాపీని రికార్డుల కొరకు తీసుకొనబడినది.వాటిని ఇరువైపుల న్యాయవాదులు గుర్తించినారు.

ఇరువైపుల కక్షిదారులు రాజీ మెమోను సమర్పించినారు.సదరు రాజీ ఈ క్రింది విధముగా ఉన్నది :

"అప్పీలుదారు మరియు ప్రతివాది మధ్య వచ్చిన పరస్పర అవగాహన దృష్ట్యా, వారు భార్య భర్తలుగా కలసి జీవించుటకు అంగీకరించినారు. ఒకరికి ఒకరు అనుకూలముగా వారిపరస్పర వైవాహిక విధులు నిర్వర్తించుచున్నారు. మరియు ప్రేమను అందించడం ద్వారా సంతోషకరమైన వివాహ జీవితము గడపడానికి, అప్పీలుదారుని కుమార్తె మరియు ఇక్కడ ప్రతివాది, వారి కుమార్తె

స్వాతిక పట్ల తల్లి ప్రేమ మరియు మార్గదర్శకత్వంతో అప్పీలుదారు మరియు ప్రతివాది ఇద్దరు కలసి జీవించడానికి మరియు సంతోషకరమైన వైవాహిక జీవితం గడపడానికి అంగీకరించినందున, పైన పేర్కొన్నబడిన పద్ధతిలో పరిష్కరించుకొనినందున కోర్టువారికి అప్పీలుదారుడు పైన పేర్కొనిన అప్పీలు ఎఫ్.సి.ఎ.ను కొనసాగించడానికి ఇష్టపడునందున, అప్పీలుదారుడు మరియు ఇక్కడ ప్రతివాది, వారి కుమార్తె స్వాతికతో కలసి జీవించడానికి మరియు అన్ని ప్రేమలు విస్తరించడానికిఅంగీకరించినారు. కావున ఆమె పట్ల అభిమానము మరియు పై విజ్ఞప్తితో తదుపరి ఆదేశాలు అవసరం లేదని తెలియజేయు చున్నారు.

ఇంకను గౌరవ ప్రదంగా సమర్పించునది ఏమనగా, గతంలో ఆమె కుమార్తె అప్పీలుదారునిపై జూబ్లీ హిల్స్ కారు బాంబ్ బ్లాస్ట్ కేసు కమ్ – అదనపు ఫ్యామిలీ కోర్టు,హైదరాబాదులో వేసిన ఎమ్.సి.నెంబరు.69/2005లో మెయింటెనెన్స్ కొరకు దాఖలు చేసినారు. సదరు మెయింటెనెన్స్ కేసులో దిగువ కోర్టు ప్రతి వాదికి మరియు వారి కుమార్తెకు నిర్వహణగా రూ. 8000/- మెయింటెనెన్స్ మంజూరు చేసినది.

సదరు ఉత్తర్వులను సవాలు చేస్తు అప్పీలుదారుడు క్రిమినల్ ఆర్.సి.1562/2006 దాఖలు చేసినారు. తద్వారా మెయింటెనెన్స్ ను రూ.8000/- నుండి 6,000 తగ్గించడం ద్వారా క్రిమినల్ ఆర్.సి.ని. పాక్షికముగా అనుమతించబడినది. ప్రతివాది మరియు ఆమె కుమార్తె కూడా క్రిమినల్ ఆర్.సి. 1796/2006 ద్వారా మెయింటెనెన్స్ పెంపు కోసం కేసు దాఖలు చేసినారు. కాని సదరు క్రిమినల్ ఆర్.సి.ని, గౌరవ కోర్టు వారు, వారి ఉత్తర్వులైన 6 సెప్టెంబర్ 2018 నాడు క్రిమినల్ ఆర్.సి.1796/2006 ను కొట్టివేసినది.

ఇక్కడ ప్రతివాది మరియు అప్పీలుదారుడు ఆమె కుమార్తెతో పాటు అప్పీలు దారునితో కలసి నివస్తునట్లు ప్రకటించి, అంగీకరించినందున, ప్రతివాది మరియు వారి కుమార్తె స్వాతిక నిర్వహణపై అప్పీలుదారుపై ఎటువంటి దావా ఉండదని అంగీకరించినారు. కావున యమ్.సి.69/2005 మాఫీ అయినట్లు పరిగణించబడును. ”

కక్షిదారుల మధ్య రాజీ వెలుగులోనికి వచ్చినందున, అప్పీలుదారుడు సదరు అప్పీలును, ఉపసంహరించుకోవాలని కోరుచున్నాడు.కావున సదరు రాజీని రికార్డులలోనికి తీసుకొనబడినది.

కావున,ఈ అప్పీలు ఉపసంహరించుకొన్నదరిమిలా కొట్టి వేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

దాని కొనసాగింపుగా, ఇతర పిటిషన్లు ఏమైనా పెండింగులో ఉన్నట్లయితే అవి కూడామూసివేయబతాయి.

**శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ న్యాయమూర్తి**

**(టి. అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి )**

**1 ఏప్రిల్,2019**